

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 25, మే 2025 పేజీలు - 8

### రాజీవ్ యువ వికాస పథకంతో

## నిరుద్యోగ యువతను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**- కలెక్టర్ హనుమంతరావు**

భువనగిరి, మేజర్‌న్యూస్ : శనివారం కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస పథకం పై భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెంపొందించే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలన్నారు.ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ ఈబిసి నిరుద్యోగుల కుటుంబాల జీవన ప్రగతి రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం క్రింద యూనిట్లను నెలకొల్పుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని కుటుంబాలకు సమన్యాయం జరిగే విధంగా పారదర్శకతతో చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం అవగాహనతో జరగాలన్నారు. నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలని, సాధికారిత సాధించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి డిఆర్ డిఏ పిడి నాగిరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్, బీసీ సంక్షేమ అధికారి యాదయ్య పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు వెళ్తున్నాం

**- జూన్‌నెల చివరి న ఆటికి హౌజింగ్ కాలనీ ఇండ్లు పూర్తి చేయాలి**

**- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిరుద్యోగులకు ఉపాధి కల్పనకు గొప్ప అవకాశం**

**- రోడ్ల పనులు నాణ్యతగా పాటించాలి**

**- రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి ఒక యజ్ఞంలా తలపెట్టి రాజకీయాలకు తావులేకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్తున్నా మని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇండ్లను, రూ.30 కోట్లతో నిర్మించే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, రూ.6.0 కోట్లతో నిర్మించే ఐటిఐ కళాశాల, రూ.8కోట్లతో నిర్మించే ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్, ఔటర్‌రింగ్‌రోడ్డు, రూ.4.5కోట్లతో నిర్మించే డిగ్రీ కళాశాల, రూ.8.5 కోట్లతో నిర్మించే జూనియర్ కళాశాల నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రామస్వామిగుట్ట వద్ద ఇండ్లు జూన్ చివరినాటికి పూర్తిచేసి జూలై ఆగస్టులో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలని, పనులన్ని వేగవంతంగా నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిరుద్యోగులకు ఉపాధి కల్పన గొప్ప అవకాశమని, ఏటిసి ద్వారా అడ్వాన్స్ స్కిల్స్, రోబో టెక్నాలజీ, ఎలక్ట్రికల్ వెహికల్ రిపేర్, ప్రాసెసింగ్ టెక్నాలజీ లాంటి వాటిపై 170 మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని, జూన్ నాటికి నిర్మాణం పూర్తిచేసి జూలై నుండి తరగతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్‌అండ్‌బి, డిఎంఎఫ్‌టి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్లు అన్ని వేగవంతంగా నాణ్యతగా నిర్మించాలని, రోడ్లు వేసేటప్పుడు ఎలక్ట్రికల్ పోల్స్ అడ్డు ఉంటే వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఆర్‌అండ్‌బి ఎస్ఈ సీతారామయ్య, పిఆర్ఈఈ వెంకటయ్య, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, హౌజింగ్ ఎస్ఈ వెంకటదాస్‌రెడ్డి, డిఈ జగన్, ఏఈ సాయిరాంరెడ్డి, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కుటుంబానికి రక్షణ కరువు

**- బజారను ఆక్రమించి నిర్మాణం - తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు**

**- ట్రాక్టర్ నడవకుండా అడ్డుపడటం అడుగుతే ఆయుధాలతో బెదిరించడం**

**- సిసి రోడ్డు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు**



వేములపల్లి, మేజర్‌న్యూస్ : అసలే చిన్న బజార్ ఆ బజారులో 10 మీటర్ల రోడ్డు ఆరోడ్డుపై నాలుగు మీటర్లలో గోడ మెట్లు కబ్జా మండలంలోని ఆమనగల్లు గ్రామంలోని ఓ కాలనీలో మెరుగు జానీ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబర్ నివాసం ఉంటున్న బజార్‌లో 10 ఫీట్లు సిసిరోడ్డు ప్రభుత్వం నిర్మిస్తే ఆ బజార్‌కు చెందిన ఓ వ్యక్తి నాలుగు ఫీట్ల వరకు సిసి రోడ్డుపై అక్రమంగా ప్రహరిగోడ, మెట్లు నిర్మించి కాలనీవాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గతనెల 28వ తేదీన బాధితుడు మెరుగు జానీ అను వ్యక్తి బజార్ రోడ్డుపై మెట్లు కట్టి నా ట్రాక్టర్ వెళ్లకుండా అడ్డుపడున్నారని సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచస్త్రశారు. అధికారులు సిబ్బందితో కలసి రావడం సిసిరోడ్డు కబ్జా చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేసి వారాలు గడుస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదు. సమస్యను పరిష్కారం చేయండి అని కార్యదర్శిని అడగగా పై అధికారులు అడగమని చెప్పడంపై అధికారులను సంప్రదిస్తే ఇది మా పరిధి కాదు మేం చేయలేం అని ఎంపిడివో అధికారి చేతులేత్తయం చాలా ఆశ్చర్యకరంగా మారింది. పంచాయతీ కార్యదర్శి నుండి జిల్లా అధికారుల వరకు నిర్లక్ష్యం చేస్తూ రైతు కుటుంబానికి వ్యవసాయం చేసుకోకుండా ట్రాక్టర్‌ను ఇంటి నుండి బయటకు వెళ్లకుండా అడ్డుపల్లి మరణాయుధాలతో భయభ్రాంతులకు గురిచేస్తున్న కబ్జాదారులపై ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వారిపై తగు చర్యలు తీసుకుని రోడ్డుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి రైతు కుటుంబానికి, బజార్ బాటసారులకు న్యాయం చేయాలని కోరారు.

## స్వర్ణగిరిలో స్వామివారికి కర్పూర మంగళహారతులు

భువనగిరి, మేజర్‌న్యూస్ : సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. మంగళహారతులు సమర్పించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.



సూర్య


# మన్యం ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన గిరి ప్రసాద్

- ఏశాల అశోక్




భువనగిరి, మేజర్‌న్యూస్ : సిపిఐ జిల్లా కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు సాయుధ పోరాట యోధులు మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ మన్యం ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన గిరిప్రసాద్‌ను అంతం చేసేందుకు నిజాం రక్కసి మూకలు అనేక ప్రయత్నాలు చేశాయని గిరి దళంపై కాల్పులు జరపడంతో తుపాకీ గుండ్లకు గిరి ప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారని రక్తం మడుగులో ఉన్న గిరిప్రసాద్ను గిరిజనులు రక్షించారని సాయుధ పోరాట విరమణ అనంతరం ఖమ్మం శాసనసభ్యులుగా ఎన్నికైనారని అన్నారు. 1992లో రాజ్యసభ సభ్యునిగా ఖమ్మం జిల్లా కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా గిరిప్రసాద్ పనిచేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మయ్య నాయకులు చింతల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్

# ఎండీ రియాజ్ జన్మదిన వేడుకలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక లైబ్రరీలో రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవీయ విలువలకు సాక్ష్యం విద్యార్థుల పాలిట కల్పవృక్షం తనను తాను చెక్కుకుంటూ నిటారుగా నిలిచిన పర్వతం. ఆయన ఒక ఆపన్న హస్తం. స్నేహితులే తనకు సమస్తం కులమతాలకు అతీతమైన మనస్తత్వం, విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణుడు, అభ్యుదయ వాది, టిపిసిసి అధికార ప్రతినిధి, ఒక మంచి భావసారూప్యత గల నాయకుడు, మృదు స్వభావి, స్నేహశీలి, అట్టడుగు వర్గాల ఆత్మబంధువు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌కి, జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్, చిక్కుల వెంకటేష్ పడిగేలా ప్రదీప్, నాగరాజు, యాదగిరి, అభిద్ అలీ, ఎడ్ల శ్రీనివాస్, అమనాథ్, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల్లో పాల్గొన్న వంగపల్లి అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరి గుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం ఆశ్రమ నిర్వాహకులు వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి కాళేశ్వరం శ్రీ సరస్వతి పుష్కరాల్లో పాల్గొని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ అమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, పవిత్ర నది స్నానం చేయడం ఒక అపురూప ఘట్టం అని, పుష్కర సమయంలో నది స్నానం ఆచరించడం మహా పుణ్యం అని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

# యేసు నామకరణ దేవాలయంలో ఘనంగా నిత్య సహాయమాత పండుగ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో నిత్య సహాయ మాత పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రోజ్ మెరియన్స్ సభ నుంచి గురువు భాగ్యరాజ్ పాల్గొని దివ్యబలి పూజ సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలమంతా కలిగిన మేలులకు కృతజ్ఞతగా నిత్య సహాయమాత పండుగ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి,సంఘం బలోపేతానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. నిత్య సహాయమాత సందేశాన్ని భక్తులకు వివరించారు. సాయంకాలం వేళ గ్రామ పురవీధులలో నిత్య సహాయ మాత విగ్రహాన్ని నూతనంగా ఏర్పాటు చేసిన తేరులో ప్రదక్షిణంగా ఊరేగించారు. నూతనంగా ఏర్పాటు చేసిన తేరును రావెల రమేష్ బాబు మేరి కుటుంబ సభ్యులు దేవాలయానికి బహుకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను దేవాలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. దివ్యబలి పూజ అనంతరం ఏర్పాటు చేసిన విందు భోజనాన్ని మండల కేంద్రానికి చెందిన చెన్నోజు రాజు రమాదేవి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాతలకి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత గురువులు ప్రతాప్, ధనరాజ్, రాయప్ప, చిన్నయ్య, అంతోని, గ్రామస్తులు మార్నేని ప్రభాకర్, సాగర్, మధు, సుధాకర్, తంబి, జోసఫ్, రాజా, భాస్కర్, రవి, లూర్థురాజు, విజయ్, ఆరోగ్యం, ప్రకాష్, జ్యాకిమ్, వినయ్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులను సన్మానించిన లయన్స్ క్లబ్




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థిని, విద్యార్థులను శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి సైదా నాయక్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి లైయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనగాం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపడుతాం అన్నారు. బహుమతుల దాతలు ఐన లయన్స్ క్లబ్ సభ్యులు పాటి మాధవరెడ్డి, కంభంపాటి సతీష్, రేగులగడ్డ నరసింహ గౌడ్, మునుగోటి స్వామిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, వరకాంతం భాస్కర్ రెడ్డి, గంగాపురం భాస్కర్ గౌడ్, రంగా వెంకన్న, మేడిశెట్టి శ్రవణ్ పాల్గొన్నారు.

# ఎంపిఎల్ పరిశ్రమ యాజమాన్యం పై చర్య తీసుకోవాలి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల ఎంపిఎల్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ కృష్ణ నాయక్‌కు శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ మాట్లాడుతూ ఈ పరిశ్రమ ద్వారా వెదజల్లుతున్న విష వాయువుల వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అనేకమంది రోగాల బారిన పడుతున్నారని, వాతావరణం కాలుష్యంగా మారుతుందని, గొర్రెలు కాలుష్యంతో కూడిన గడ్డి తినడం వల్ల గొర్రెలు మరణిస్తున్నాయని, భూగర్భ జలాలు కాలుష్యం అవుతున్నాయని అట్టి ఎంపిఎల్ పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ప్రజలను కాపాడవలసిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, మండల కార్యవర్గ సభ్యులు దేశ గాని బాలరాజు, నర్రా శేఖర్ రెడ్డి, గుండాల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బుస్సా జనార్ధన్ మృతికి నివాళులు

### మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రానికి చెందిన నమస్తే తెలంగాణ విలేకరి బుస్సా శ్రీనివాస్ సోదరుడు బుస్సా జనార్ధన్ అనారోగ్యంతో శనివారం మరణించగా పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేటి కృష్ణ, రేముడల లింగుస్వామి,ఎం డి ఇబ్రహీం, గంటా శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.



మేళ్లచెరువులో నకిలీ బంగారం అమ్మిన వ్యక్తిని మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్ పట్టుకొని కోర్టుకు రిమాండ్ చేయడం జరిగింది.

# కమ్యూనిస్టులు లేకపోతే సమాజంలో మార్పులు ఉండేవి కావు

### – సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు

### – సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : కమ్యూనిస్టులే లేకపోతే నేటి సమాజంలోని ప్రజలలో మార్పులు ఉండేవి కావని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలో సిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ నల్లమల్ల గిరిప్రసాద్ 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కామ్రేడ్ గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అనేక మార్పులకు కారణమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దళ కమాండర్‌గా పనిచేసిన కామ్రేడ్ గిరిప్రసాద్ పోరాటాలను కొనియాడారు. దేశంలో ఆర్థిక అంతరాలను తగ్గించడంలో, పేద రైతులకు,కార్మికులకు హక్కులు కల్పించడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని తెలిపారు. ఆనాటి తరం కమ్యూనిస్టుల ప్రాణాల త్యాగం వలనే ఈనాడు ప్రజలు సమానత్వం,స్వేచ్ఛ అనుభవిస్తున్నారనటంలో సందేహము లేదన్నారు. ఆనాటి నాయకుల ఆదర్శాల స్ఫూర్తితో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదం,ప్రైవేటీకరణ విధానాలపై సిపిఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడ, పోకల వెంకటేశ్వర్లు,సోమగాని కృష్ణ, యల్లావుల రమేష్, జక్కుల శ్రీనివాస్, జడ వెంకన్న, మామిడి వెంకయ్య, సుందరి పద్మ, యల్లావుల ఉమా, చెన్నగాని సైదులు,చక్రాల స్టాలిన్, మామిడి నరసయ్య, యల్లావుల సురేందర్, మీసాల గాంధీ, జక్కుల రమణ పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పులగంబండ గ్రామపంచాయతీ పరిధిలోని జగన్నతండా గ్రామ ప్రజలు ఉపాధి హామీ పనులలో భాగంగా భిక్షంరెడ్డి పొలంలో పనిచేస్తుండగా శనివారం శ్రీఆంజనేయస్వామి విగ్రహం ప్రత్యక్షమైనట్లు గ్రామస్తులకు తెలవడంతో అక్కడే ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్టించి గ్రామప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# చిరువ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలి



మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలో ఉన్న సాగర్‌రోడ్డులో ట్రాఫిక్ ఆంక్షల పేరుతో చిరువ్యాపారుల బ్రతుకులను చిన్నభిన్నం చేస్తూ ఉపాధి కోల్పోతున్నటువంటి తోపుడు బండ్లు, డబ్బాలు,చిరువ్యాపారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు ధనావత్ ప్రకాష్‌నాయుడు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిపివోకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం చిరువ్యాపారులపై చేస్తున్నటువంటి దౌర్జన్యాలు దాడులు ఆపాలన్నారు. ప్రభుత్వం,అధికారులు చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ మార్గం చూపించి, ఉపాధి కల్పించి ప్రభుత్వం ప్రవేశపెట్టే రాజీవ్ యువ వికాసం అనే పథకంలో వారికి కుటుంబానికి రూ.4 లక్షలు సబ్సిడి రుణ సదుపాయం కల్పించి ఆదుకోవాలన్నారు. బడా వ్యాపారులకు వత్తాసు పలుకుతూ చిరువ్యాపారులపై దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజాప్రభుత్వం అంటే పేద ప్రజలపై దాడి చేయడమేనా దీనిపై ప్రజాసంఘాలన్ని చిరువ్యాపారులకు మద్దతుగా ఉండాలని పేర్కొన్నారు. చిరువ్యాపారులకు న్యాయం జరిగేంత వరకు సేవాలాల్‌సేన వాళ్లకు మద్దతుగా పోరాడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో సేవాలాల్‌సేన జిల్లా ఉపాధ్యక్షులు సచిన్‌నాయక్, నాయకులు రాందాస్‌నాయక్, బాబు,సురేష్,గిరి, వెంకటేష్, లింగానాయక్, దినేష్ పాల్గొన్నారు.

# దేశ సమైక్యత సమగ్రత సిపిఐ లక్ష్యం

### – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్



చింతలపాలెం,మేజర్‌న్యూస్: దేశ సమైక్యతసమగ్రత సిపిఐ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ మండల మహాసభ కళ్యాణ మండపంలో జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా హజరై ఆయన మాట్లాడారు. పవాల్గావ్ ఉగ్రదాడిలో మృతిచెందిన అమాయక పౌరుల ఉసురుదీసిన పాకిస్థాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టుపెట్టడాన్ని సిపిఐ హర్షిస్తోందని, భారత అంతరంగ విషయాల్లో ట్రంప్ జోక్యం చేసుకోవడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నామని ఆయన తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆ పథకంలో రాజకీయ జోక్యం తగదని ఎన్నికల నాడు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని , హామీల అమలుకై సిపిఐ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామని ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్‌లో పార్టీ రాష్ట్ర మహాసభలు,పంజాబ్ రాజధాని చండీగడ్‌లో మహాసభలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, ఎస్టియూ రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, సిపిఐ మండల కార్యదర్శులు రవి, సారెడ్డి పాపిరెడ్డి, జలాలుద్దీన్, గంధం మంగయ్య, భూక్యా రామారావు, తాళ్లూరు శ్రీను, గోనె అంకయ్య, బారెడ్డి హైమావతి, గొంగడి భద్రరెడ్డి, భీమిశెట్టి పద్మ పాల్గొన్నారు.

# క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి




గరిడేపల్లి,మేజర్‌న్యూస్: క్షయవ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ నరేష్ కోరారు. శనివారం పిహెచ్‌సి పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామంలోని పల్లెదవాఖానాలో క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న 13 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు, బరువు తగ్గిపోవడం,జ్వరం రావడం, దగ్గినప్పుడు రక్తపుజీరలు పడటం వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా తెమడ పరీక్షలు చేయించు కోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారు,షుగర్‌వ్యాధిగ్రస్తులు ప్రతి ఆరునెలల కొకసారి తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధినిర్ధారణ అయినట్లయితే వారికి ఆరునెలల పాటు ఉచితంగా మందులు, న్యూట్రిషియన్ కిట్స్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.,అంజయ్యగౌడ్, ఎంపిహెచ్‌ఏ శ్రీనివాస్, ఎల్‌టీ ఉపేందర్,ఆశ బూబమ్మ పాల్గొన్నారు.

# కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికే సీఎంపై విమర్శలు

### టిపిసిసి నేత డాక్టర్ సగరపు ప్రసాద్



చివ్వెంల, మేజర్‌న్యూస్ : కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికే సీఎం రేవంత్‌పై విమర్శలు చేస్తున్నారని టిపిసిసి నేత డాక్టర్ సగరపు ప్రసాద్ మండిపడ్డారు. తెలంగాణ సంపదను సీఎం ఢిల్లీ భాషలకు, బాసులకు దోచిపెడుతున్నారని కేటీఆర్ చేసిన ఆరోపణలపై ఆయన ఫైర్ అయ్యారు. శనివారం ఢిల్లీ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌ను డైవర్ట్ చేయడానికి మాజీ మంత్రి కేటిఆర్ ఇలా మాట్లాడారని దుయ్యబట్టారు. బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య బంధం ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయన్నారు. బిఆర్‌ఎస్ మూడు ముక్కలు కాబోతుందని జోష్యం చెప్పారు. దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారని విమర్శించారు. కేటీఆర్ ముక్కు నేలకు రాసి రోజుకు 18 గంటలు పనిచేస్తున్న ముఖ్యమంత్రి, డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రామపాలన అధికారి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : గ్రామపాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే గ్రామపాలన అధికారి పరీక్షలకు సూర్యాపేట జిల్లాలో 193 మంది అభ్యర్థులు హాజరవుతారని సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గర్ల్స్ కాలేజీలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. రెవెన్యూ డివిజనల్ నోడల్ అధికారిగా ఈ పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్‌ఫోన్లు, చేతి గడియారాలకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్షకి హాజరయ్యేటప్పుడు 2 పాస్ ఫోటోలు, ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు, పాన్‌కార్డు, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్, డిపార్టుమెంట్ ఎంప్లాయిమెంట్ కార్డులలో ఏదో ఒక్క గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రం గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని, గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బియన్‌యస్‌యస్ సెక్షన్ అమలు చేసి పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# సిపిఐ మండల 15వ మహాసభను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం



మునుగోడు, మేజర్‌న్యూస్ : సిపిఐ మండల 15వ మహాసభను జయప్రదం చేయండి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం పార్టీ శ్రేణులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ మునుగోడు మండల కౌన్సిల్ సమావేశం బొమ్మరగొని లాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఏర్పాటై నాటినుండి నేటి వరకు పేద ప్రజల పక్షాన, కార్మికుల, కర్షకుల, హక్కుల సాధనకై పోరాడుతుందన్నారు. బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈనెల మే 29న సింగారం గ్రామంలో సీపీఐ మునుగోడు మండల 15 మహాసభను విజయవంతం చేయాలని వారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శీను మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళను లబ్ధిదారులను ఎంపిక విషయంలో అధికార్లు న్యాయబద్ధంగా ఉంటూ పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా కృషి చేయాలన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లోనై అర్హులైన లబ్ధిదారులకు నష్టం కలగకుండా లబ్ధి చేకూర్చే విధంగా పనిచేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, మాజీ జెడ్పిటిసి గోల్కొండ లింగయ్య, మండల సహాయ కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, కార్యవర్గ సభ్యులు దుబ్బ వెంకన్న,వనం వెంకన్న, ఈదులకంటి కైలాస్, మండల కౌన్సిల్ సభ్యులు బైరుగొండ వెంకన్న, జనుకుంట్ల నరసింహ, బొల్గురి ఎల్లయ్య,బీసం ముత్తయ్య, ఎండి జాను, రేవెల్లి అంజయ్య,బెల్లం శివయ్య, పుల్కరం ఆంజనేయులు, నకరికంటి సత్యనారాయణ, కురుమర్తి ముత్తయ్య,తీర్పారి కృష్ణయ్య, శిరగోని శంకర్, మోకాళ్ళ పరమేశ, కొండ అంజయ్య పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి గ్రామ ప్రజలను ఆశీర్వదించు తల్లి

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి దుర్గమ్మ తల్లి దత్తాయపల్లి గ్రామాన్ని ఎల్లవేళలా అండగా ఉండి ప్రజలకు ఆశీర్వదించి, దైవంతో గ్రామాన్ని ప్రజలకు కాపాడాలని, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ప్రత్యేక పూజలు చేశారు. శనివారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి, దుర్గమ్మ పండుగ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిలో భాగంగా గ్రామ దేవతల పండుగలు చాలా ప్రత్యేకంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. గ్రామ ప్రజలపై దుర్గమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో గడపాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనాపత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, దేవరుప్పుల మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల పరిధిలోని ఉరుమండ్ల గ్రామంలో నిర్వహిస్తున్న వేసవి హాకీ శిక్షణ శిబిరాన్ని శనివారం నల్గొండ జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 14 గ్రామాలలో వివిధ క్రీడలలో విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని గ్రామీణ ప్రాంతంలో ఉండే విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించడానికి వేసవి శిక్షణ శిబిరాలను ప్రభుత్వం చేపట్టిందని గ్రామీణ ప్రాంతాల్లో ఉండేటువంటి క్రీడా స్ఫూర్తిని వెలికితీయడం కోసమే దీని ముఖ్య ఉద్దేశమని విద్యార్థులలో క్రీడల పట్ల ఎక్కువ ఆసక్తి చూపించడంతో పాటు క్రీడలలో ఉండే మెలకులను విద్యార్థులు ఈ ఉచిత హాకీ శిక్షణ శిబిరంలో నేర్చుకుంటారని అన్నారు. అంతే కాకుండా క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల వల్ల స్నేహభావాన్ని పెంపొందించుకోవచ్చు అని, సమాజంలో క్రమశిక్షణతో ఎలా మెలగాలో తెలియజేస్తాయని అన్నారు క్రీడలతో పాటు ఈ వేసవి శిక్షణ శిబిరాల్లో వ్యాయామ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని తెలియజేశారు క్రీడల వల్ల భవిష్యత్తులో క్రీడా విభాగంలో ఉన్నత ఉద్యోగాలను కూడా సంపాదించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చని విద్యార్థులకు తెలియజేశారు అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల వేసవి శిక్షణ హాకీ శిక్షకుడు గంగాపురం రాము, సీనియర్ క్రీడాకారుడు ఎలుగు చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు ధర్మేందర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలోకాసుల వర్షం కురిపించిన టిజి29ఏ 9999 ఫ్యాన్సీనెంబర్

## 3,50,999కు దక్కించుకున్న రామినేని శ్రీనివాసరావు

### కోదాడ చరిత్రలో రికార్డు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయం ఏర్పడిన 25 సంవత్సరాలలో ఫ్యాన్సీ నెంబర్‌కు ఆల్ టైం రికార్డు పలికి కాసుల వర్షం కురిపించింది. కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు రామినేని శ్రీనివాస రావు ఇటీవల నూతనంగా కొనుగోలు చేసిన తన టయోటా ఫార్చునర్ లెజెండ్ కారు నెంబర్ కోసం ఏకంగా లక్షల రూపాయలు ఖర్చు చేశారు. శనివారం కోదాడ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయంలో ఆన్ లైన్ బిడ్డింగ్‌లో టిజి29ఏ 9999 నెంబర్‌కు రికార్డు స్థాయిలో 3,50, 999 రూపాయలకు దక్కించుకొని ప్రభుత్వానికి చెల్లించి తనకు నచ్చిన నెంబర్‌ను దక్కించు కున్నారు. కారణం ఏదైనా ఫ్యాన్సీ నెంబర్ వేలంతో ప్రభుత్వానికి కాసుల వర్షం కురుస్తుంది.


# బ్రిడ్జి నిర్మాణ పనులలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనుల లో ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాల పైన అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంలను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, మేధావులు, వ్యాపారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ విద్యార్థినికి డాక్టరేట్



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణానికి చెందిన చింతలపాటి మమత నాగేంద్రంకు ఉస్మానియా యూనివర్శిటీ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా శనివారం మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్శిటీ బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో “కోవిడ్ మహమ్మారికి ముందు తరువాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం” అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి.శేఖర్ పర్యవేక్షణలో పిహెచ్డి పూర్తి చేయడంతో ఈ డాక్టరేట్ వరించింది అని మమత తెలిపింది. మమతకు డాక్టరేట్ వరించడంతో పట్టణానికి చెందిన మమత నాగేంద్రం, తల్లిదండ్రులు శ్రీరాములు- నాగమణి వారి కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# రాజీవ్ శాంతినగర్ ఎత్తి పోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- లిఫ్ట్ పూర్తయితే 5000 ఎకరాలకి శాశ్వతంగా సాగునీరు

- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

- లిఫ్ట్ మరమ్మత్తు పనులు పరిశీలించి అధికారులను ఆదేశించిన మంత్రి



కోదాడ, మేజర్‌న్యూస్ : రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్ లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతి నగర్ ఎత్తి పోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చే శాంతి నగర్ లిఫ్ట్‌ని ప్రారంభించటం జరిగిందని, 2016 తరువాత లిఫ్ట్ పని చేయటం లేదని గత ఆగస్టు 30 న వచ్చిన వరదతో పుంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు.ఎంత పెద్ద వరద ఉధృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ నిర్మించటం జరుగుతుందని ,దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3,129 ఎకరాలు, కోదాడ మండలం లోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5000 ఎకరాలు తీవ్ర కరవు వచ్చిన పాలేరు వాగు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకొని రావటం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వా యర్‌కి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు,అలాగే మున్నేరు నీరుని పాలేరుకి తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు.శాంతి నగర్ లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరొక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకి పైపులు భూమికింద నుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తి పోతల పథకానికి, చెక్ డ్యామ్‌కి రాజకీయాలకి తావు లేకుండా రైతులు సహకరించాలని మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకం నిర్మించుకుందాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ హిమబిందు, నాయకులు, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ సిపిఎం మహాసభ




కోదాడ, మేజర్‌న్యూస్ : సిపిఐ కోదాడ పట్టణ 4వ మహాసభ శనివారం కోదాడ సిపిఐ కార్యాలయంలో జరిగింది. మహాసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్ట సభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనలో వ్యతిరేకంగా పోరాటాలు నడిపిన ఘనత కమ్యూనిస్టులదనని ఆయన అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో దేశ సమగ్రతకు సమైక్యతకు కమ్యూనిస్టులు అంకితమై పని చేస్తున్నారని, ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా పని చేస్తున్న లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని, దానివలన సిపిఐ 100 సంవత్సరాలుగా సజీవంగా ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కగారు ఆపరేషన్ పేరుతోబూటకపు ఎన్ కౌంటర్లను ఆపి వారిని చర్చలకు పిలవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మహాసభలో సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్,సీనియర్ నాయకులు పైడిమర్రి వెంకట నారాయణ, గోప్రా నాయక్, సైదులు, షేక్ రహిమాన్,సట్టు పార్వతి, కడియాల పద్మ, సట్టుఅంజమ్మ, షేక్ రేహనాబేగం, వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

## బహిరంగంగా ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధించబడును

### మునుగోడు గ్రామ పంచాయతీ ప్రతేక అధికారి మేకల విజయ భాస్కర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రంలోని బహిరంగా ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధించబడును అని మునుగోడు ఇంచార్జి ఎంపీడీవో మరియు గ్రామ పంచాయతీ ప్రతేక అధికారి మేకల విజయ భాస్కర్ స్పష్టం చేశారు.శనివారం మునుగోడు పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ గ్రామ ప్రజలకు,మరియు దుకాణదారులకు నోటీస్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బహిరంగంగా చెత్త వేయడం, సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించడం జరిగింది అన్నారు. దీనికి అతిక్రమిచ్చిన వారిపై జరిమానా విధించబడునన్నారు. గ్రామ ప్రజలందరు, దుకాణదారులు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితి అధికారి కె.స్వరూప రాణి, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది దత్తు, సాయి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో అన్నవితరణ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో కోదాడ నియోజకవర్గ బిజేపి నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ కూతురు కనగాల దివ్య పుట్టిన రోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో ఆశ్రమం లో ఉన్న అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు శనివారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించి తదుపరి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరు తమ కుటుంబంలో జరిగే వివిధ కార్యక్రమాల సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వారికి ఇలా అన్న వితరణ కార్యక్రమం చేసి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా దాతలు దాతృత్వంతో ముందుకు వచ్చి వారికి తోచిన విధంగా నిత్యావసర వస్తువులు కూరగాయలు బియ్యం వగైరా ఆర్థిక సహాయ సహకారాలు అందించి ఆశ్రమానికి అండగా నిలవాలని కోరారు. ముందుగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులు దివ్యకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నిత్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు వేసవి సెలవులు కావడంతో స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణం తో పాటు, సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్ఠామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.



సూర్య



# ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దేశ ద్రోహి.. కార్మిక ద్రోహి...

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్
- బీర్ల అయిలయ్య బెదిరిస్తే భయపడేది లేదు
- పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పీఎస్ఎల్వీ రాకెట్‌తో పాటు యుద్ధ విమానాల్లో వినియోగించే సాలిడ్ ప్రొపలెంట్ను తయారు చేసి కాటేపల్లి పీఈఎల్ కంపెనీ మూసివేసేందుకు ప్రయత్నిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఒక దేశ ద్రోహి.. కార్మిక ద్రోహిగా మిగిలిపోవడం ఖాయమని మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ అన్నారు. కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ కంపెనీ యాజమాన్యాన్ని రూ.5 కోట్లు డిమాండ్ చేసి ఇవ్వకపోతే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పేరుతో ఆ కంపెనీకి విద్యుత్ సరఫరాను నిలిపివేయించారని ఆరోపించారు. శనివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో ప్రొపలెంట్ పేల్లిన ఘటనలో నలుగురు కార్మికులు మృతి చెందగా కంపెనీ యాజమాన్యం వారికి ఒక్కొక్కరికి రూ.కోటి, ఒక ఉద్యోగం ఇస్తామని హామీనిచ్చిందన్నారు. తనకు కూడా కావాలని రూ.5 కోట్ల డిమాండ్ చేసిన్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. యాజమాన్యం ఒప్పుకోకపోవడంతో ఆ కంపెనీ పై పగబట్టి సుమారు 300 కార్యికులకు ఉద్యోగాలు లేకుండా చేసి కార్మిక ద్రోహిగా నిలుస్తున్నారని అన్నాడు. 17 నెలల కాలంలో అలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమార్జనే లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పెద్దకుదుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు మధ్యవర్తిత్వంతో ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ యాజమాన్యాన్ని డబ్బులు డిమాండ్ చేస్తున్నది ప్రజలు, కార్మికులు గమనిస్తున్నారని అన్నారు. అడిగిన డబ్బులు ఇవ్వలేదన్న కక్షసాధింపు ధోరణితోనే కాటేపల్లి పీఈఎల్ కంపెనీకి రావాల్సిన విద్యుత్ సరఫరాను నిలిపివేసిన్నట్లు స్పష్టమవుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని పక్కనబెట్టి దానర్లనే లక్ష్యంగా భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏ భూ దందా చేసిన వీరితో మాత్రమే సంప్రదింపులు సాగుతున్నాయని అన్నారు. రెండు రోజుల్లోగా కంపెనీకి విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోతే కార్మికులందరూ కలిసి ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, బీసీ విభాగం మండల అధ్యక్షుడు కవిడే మహేందర్ మాట్లాడుతూ అధికార మదంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని, నోరు అదుపులోకి పెట్టుకోని మాట్లాడాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య దిష్టిబొమ్మ దహనం



చేయడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. మాజీ మంత్రి కేటీఆర్పై బీర్ల అయిలయ్య మాట్లాడిన మాటలను ఒక్కసారి విని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ నోరును యాసిడ్తో తో కడుగుతా.. నాలుక చీరెస్తానని మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. పోలీసులను పెట్టించి బెదిరింపులకు పాల్పడితే భయపడే ప్రసక్తేలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పెట్టుకుంటే తగిన గుణపాఠం తప్పదన్నారు. ఆలేరు ఎమ్మెల్యే వీర్ల అయిలయ్య ఇన్ని ఆస్తులు, ఇన్ని కార్లు ఎక్కడిని వచ్చాయో చెప్పాలన్నారు. ఆయన చేస్తున్న భూదందాలు ఒక్కరికొకటి బయటపడుతూనే ఉన్నాయని అన్నారు. 17 నెలల కాలంలోనే పదుల సంఖ్యలో భూరందాలకు పాల్పడిన్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయని ఇన్నారు. పోలీసులు, బంధువులను అడ్డుపెట్టుకుని విచలవిడిగా అక్రమ మార్గంలో సంపాదిస్తుంటే చూస్తు ఊరుకోమన్నారు. ఆలేరు నియోజకవర్గ వర్గాన్ని తాకట్టు పెట్టాలని దూస్తే అలేరు పట్టణంలో బొంద పెడతామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరైన నిధులకు శురుస్థాపనలు చేసుకుంటూ అభివృద్ధి మేమే చేశామని గొప్పలు చెప్పుకునుడే తప్పా, నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేకపోయాడని విమర్శించారు. ప్రశ్నించినవారిపై బెదింపులకు పాల్పదుతూ మానీ అభివృద్ధి దృష్టి పెట్టాలన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానానికి ఒక్కమాపాయి కేటాయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగ నిధులు మంజూరు చేయించుకోవాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో యాదగిరిగుట్టకు రైన ప్రభుత్వ వైద్య కళాశాల ఎక్కడపోయిందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, బీఆర్ఎస్ నాయకులు శిఖ శ్రీనివాస్, ముక్కర్ల సతీశ్వదవ్, ఆవుల సాయి, బాలయ్య గౌడ్, గుజ్జగంటి బాబురావు, సూదగాని శ్రీకాంత్, కోల సత్యం, ఎండీ యాకుబ్, కారాజీ రాజేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల పై హత్యాకాండను ఆపాలి

## వామపక్ష, ప్రజాసంఘాలు



కోదాడ, మేజర్‌న్యూస్ : అడవులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ లో భాగంగా జరుగుతున్న మావోయిస్టుల హత్యాకాండకు నిరసనగా కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా వామపక్ష, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పాల్గొని మాట్లాడుతూ అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసం ఆపరేషన్ కగారు పేరుతో మోడీ ప్రభుత్వం మావోయిస్టులను, ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లు చేయడం సరైంది కాదని వారు అన్నారు. మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపి ఎన్కౌంటర్ అని మసి పూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 పైగా దళ సభ్యులను పోలీసు బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం ఆనవాయతిగా మారిందన్నారు. ఈ దేశ ప్రధాని మావోయిస్టులను చంపడంను ఆమోదమేనంటూ భారత రాజ్యాంగానికి విరుద్ధంగా, ప్రధానమంత్రి హెూదాలో ఉండి ఎక్స్ లో ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన వారిని అంతమొందిస్తే ఆ భావాజాలం, ఆలోచనలు అంతం అవుతాయి అనుకోవడం మూర?త్వం అన్నారు. ఎన్ కౌంటర్ల పేర్లతో మావోయిస్టులను ఆదివాసులను చంపటం వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, టీపీజేఏసీ కన్వీనర్ ముత్తవరపు రామారావు, జిఎల్యన్ రెడ్డి, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సిపిఎం టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, ఐఎఫ్టీయు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, రమేష్, నాగేశ్వర్ రావు, సావిత్రి పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన మధ్యలోనే ఆగిపోయిన రోడ్డు పనులు

## అధికారుల పర్యవేక్షణ కరువు

## ప్రయాణికులకు అవస్థలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గంలో వెల్మగూడెం నుండి గుర్రంపోడు మండల కేంద్రం వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. చేపూరు నుండి గుర్రంపోడు వరకు కంకర పోసి డాంబర్ వేయకుండా వదిలేయడంతో ప్రయాణికులు అష్ట కష్టాలు పడుతున్నారు. పనులు మొదలు పెట్టి నెలలు గడుస్తున్నా రోడ్డు పనులు మాత్రం పూర్తి చేయడం లేదు. అధికారుల పర్యవేక్షణ కొరవరడడంతో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి అర్బన్ కాలనీ రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గత సుదీర్ఘకాలంగా ఉన్న రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైల్వే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. అండర్ పాస్ వద్ద రాత్రి వేళలో ఇబ్బందులు లేకుండా ఉండడానికి లైటింగ్ కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అండర్ పాస్ పూర్తి చేయడం ద్వారా కాలనీవాసులకు అత్యవసర సమయంలో అంబులెన్స్‌లు, ఇతర వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా చేయడం జరిగిందని అన్నారు. త్వరలో పూర్ధి స్థాయిలో పనులు పూర్ధి చేసి ప్రారంబిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కూర వెంకటేష్, వార్డు అధ్యక్షులు పోలిశెట్టి అనిల్ కుమార్, వస్తుపుల సాయి కిరణ్,శ్రీధర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# తహశీల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన జ్యోతిని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉయ్యాల అంజయ్య,ఖాజ తదితరులు పాల్గొన్నారు.

